5

# యేసు ఎందుకు మనవలె అయ్యాడు?

## (2:5-18)

యేసు శరీరధారియయ్యాడని అనగా ఆయన మనుష్యుడయ్యాడని అనగా ఆయన *మనవలె* అయ్యాడని మన వాక్య భాగం హెబ్రీయులకు 2:5–18 తెలియజేస్తుంది. 6 మరియు 7 వచనాల్లో గ్రంథకర్త కీర్తన 8వ అధ్యాయంలోని వాక్యమును ఉదహరిస్తూ "మనుష్యులు దూతల కంటె కొంచెం తక్కువ వారిగా చేయబడ్డారు" అని అతడు చెప్తున్నాడు. "దూతల కంటె కొంచెం తక్కువ వానిగా యేసు చేయబడ్డాడు" అని 9వ వచనంలో చూస్తున్నాము. మరో మాటలో చెప్పాలంటే, యేసు మనుష్యుడయ్యాడు. ఈ భావము ఈ వాక్య భాగం అంతటా చెప్పబడింది:

- మనుష్యులను యేసు తన "సహోదరులు" అని పిలిచాడు (11, 12 వచనాలు).
- ఆయన "రక్త మాంసములలో పాలివాడయ్యాడు" (14 వ.).
- "*అన్ని* విషయములలో ఆయన తన సహోదరుల వంటివాడయ్యాడు" (17 వ.; నొక్కి చెప్పింది నాది).

ఈ సత్యం ఒక సమస్యను తెచ్చిపెడుతుంది.[1] యేసు దూతలకంటె శ్రేష్ఠుడు అని 1:4–14లో గ్రంథకర్త స్పష్టం చేశాడు. ఇదే సత్యం 2:5లోనూ చెప్పబడింది. యేసు శరీరధారియయ్యాడని, ఆయన మనుష్యుడయ్యాడని అనగా "ఆయన దూతల కంటే తక్కువవాడు" అన్నది కూడ సత్యమే! యేసు దూతల కంటె శ్రేష్ఠుడయి, వారికంటే తక్కువవాడు ఎలా కాగలడు?

యేసు మనుష్యుడగుట ద్వారా ("దూతల కంటె తక్కువ వాడు") ఆయన దూతలకంటె శ్రేష్ఠుడయ్యాడు అన్న సత్యం ఏ మాత్రం వదిలించక, కొట్టివేయబడలేదు అని గ్రంథకర్త చెప్తున్నాడు. యేసు మనవలె అగుటకు మూడు కారణాలున్నాయని అతడు చెప్తున్నాడు.

### మానవాళి పట్ల దేవుని ఉద్దేశములను నెరవేర్చడం (2:5–8)

మానవాళి అన్నిటికంటె ఉన్నతులు కావాలని మరియు మహిమా కిరీట ధారి అవ్వాలని దేవుడు మానవుల పట్ల ఉద్దేశం కలిగియున్నాడు (6, 7, 8ఎ, బి వచనాలు), కాని మొదటి మానవులు పాపమును ఈ లోకమునకు తీసుకు వచ్చారు. దాని ఫలితంగా, అన్ని విషయాలు మానవునికి ఆధీనం చేయబడలేదు (9ఎ వ.). "ప్రస్తుతమందు మనము సమస్తమును వానికి లోపరచుట ఇంకను చూడలేదు" అని NEBలో ఉంది. యేసు తాత్కాలికంగా "అన్ని విషయములలో" (2:17). మనవలెనే అయ్యేంత వరకు మానవాళి పట్ల దేవుని ఉద్దేశం స్పష్టం చేయబడలేదు. "దూతలకంటె కొంచెము తక్కువవాడుగా చేయబడిన యేసు మరణము పొందినందున … ఆయనను చూచుచున్నాము" (9ఎ వ.). ఆఖరికి యేసు మానవాళి పట్ల

దేవుని ఉద్దేశములను నెరవేర్చి "మహిమా ప్రభావములతో కిరీటము ధరించిన వానిగా ఆయనను చూచుచున్నాము" (9బి వ.).

*యేసు ద్వారా* "దేవుడు అనేకులైన కమారులను మహిమకు తెచ్చుచున్నాడు" (10 వ.). యేసు మనవలెనే అగుట ద్వారా మానవాళి పట్ల దేవుని ప్రణాళిక వెల్లడయ్యింది.

**మన నిమిత్తం చనిపోవుటకు (2:9–16)**

క్రీస్తు చనిపోవడం అవశ్యకము. "మరణము అనుభవించునట్లు"[2] అని 9వ వచనం సూచిస్తుంది. అయితే ఆయన ఒక ఆత్మ సంబంధ వ్యక్తిగా చనిపోలేదు. ఆయన చనిపోవుటకు రక్తమాంసములు గలిగినవాడై శరీరధారియై వచ్చాడు. ఆయన మన వలె అగుటవలన, "దేవుని కృపవలన ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించాడు" (9వ వ.). మన పాపముల శిక్షావిధిని తీసివేయుటకు ఆయన మనవలె అయ్యాడు.

మానవాళి మీద సాతాను దుర్మార్గపు పట్టును విడిపించడం కోసం యేసు చనిపోయి మృతులలోనుండి లేపబడడం అవశ్యకమైనది. ఇక్కడ ఇందుకు యేసు రక్తమాంసములు గలవాడవ్వవలసి వచ్చింది:

> కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణముయొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకును … ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను (14 వ.).

యేసు యొక్క పునరుత్థానం మన వాక్య భాగములో ప్రత్యక్షంగా పేర్కొనబడలేదు గాని, ఇది పరోక్షంగా చెప్పబడింది.[3] యేసు మనవలె అయి, మరణము నుండి పునరుత్థానము పొందియున్నాడు గనుక, ఆయన "జీవితకాలమంతయు మరణభయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును" (15 వ.) సమర్థుడయ్యాడు.

**మన నిమిత్తం విజ్ఞాపనము చేయుటకు (2:17, 18)**

యేసు మన ప్రధాన యాజకుడు[4] అన్న హెబ్రీ పత్రిక యొక్క ముఖ్య ఉద్దేశం ఇక్కడ పరిచయం చేయబడింది. మనకు ప్రధాన యాజకుడగు నిమిత్తము, మరియు మనకు ప్రతినిధియగుటకు యేసు మనవంటివాడు కావలసి వచ్చెను.

> కావున ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకమునుగల ప్రధాన యాజకుడగు నిమిత్తము, అన్ని విషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు కావలసివచ్చెను. తాను శోధింపబడి శ్రమ పొందెను గనుక శోధింపబడువారికిని సహాయము చేయగలవాడైయున్నాడు (17, 18 వచనాలు).

ఈ లోక సంబంధమైన ప్రధాన యాజకుడు సంవత్సరానికొక్కమారు ప్రాయశ్చిత్త దినములను బలి అర్పించేవాడు. "ప్రజలందరి పాపములకు ప్రాయశ్చిత్తం చేయుటకు" – దేవుని ఉగ్రతనుండి తప్పించుటకు అతడు ఈలాగు చేసేవాడు. అయితే మన ప్రధాన యాజకుడైన యేసుక్రీస్తు మన పాపములకు తనను తానే బలిగా అర్పించుకున్నాడు. అయితే ఇందుకు ఆయన ఇంతకంటే ఎక్కువే చేశాడు. మన ప్రధాన యాజకుడు అంతటితో ఆగక "శోధింపబడువారికి సహాయము చేయగలవాడైయున్నారు" మన ప్రధాన యాజకుడు మన

నిమిత్తం *విజ్ఞాపన* చేయువాడు అని 4వ అధ్యాయం తెలియజేస్తుంది (14–16 వచనాలు).

యేసు మనుష్యుడగుట అనేది దూతల మీద ఆయన ఆధిక్యతను కొట్టివేస్తుందా! లేదు అని మన వాక్యభాగం చెప్తుంది. దేవుని ప్రణాళిక, ఉద్దేశములను నెరవేర్చుటకు యేసు మనుష్యుడు కావలసి వచ్చింది. ఆయన మన వలెనే అయ్యాడు అన్న సత్యం ఆయన ఘనత మహిమను మరింత శోభయమానం చేస్తున్నది.

---

సూచనలు

[1]"అయితే" అన్న మాటతో 6వ వచనం ఆరంభమవుతుంది. ఇది భిన్నత్వమును సూచిస్తుంది. [2]శ్రమపడుతున్న మెస్సీయా అనే భావన యూదులకు మింగుడు పడనిదిగా ఉంది. మెస్సీయా ఎందుకు శ్రమ పడవలసి వచ్చిందో గ్రంథకర్త చెప్తున్నాడు. [3]పునరుత్థానం అనే అంశం హెబ్రీయులకు పత్రికలో అనేక మార్లు సాధారణ రీతలో చెప్పబడింది: 6:2; 11:19, 35. [4]యేసు యొక్క యాజకత్వం పరోక్షంగా ముందే చెప్పబడినా (1:3), ప్రాచీన పత్రికలో ప్రధాన యాజకునిగా యేసు ప్రస్తావించబడడం ఇదే మొదటిసారి.